క్లుప్తంగా

లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలి



లచ్చగూడెం పాఠశాలలో విద్యార్థులను పరీక్షిస్తున్న ఏఎంఓ

చింతకాని: విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేలా ముందుకు సాగాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి కె.ర వికుమార్ సూచించారు. మండలంలోని లచ్చ గూడెంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, కేజీబీవీని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల సామర్థ్యా లను పరీక్షించాక, ఉన్నత పాఠశాలలో ఎస్సెస్సీ విద్యార్థులకు సూచనలు చేశారు. ఆతర్వాత కేజీబీవీలో కూడా విద్యార్థులు సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. హెచ్ఎం లు హుస్సేన్, విజయభాస్కర్, కేజీబీవీ ప్రత్యే కాధికారి కాంతకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే పరిశీలన



బోనకల్: ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ చందర్

బోనకల్/ముదిగొండ: బోనకల్‌లోని ముష్టికుం ట్లలో నిర్వహించిన ఇంటింటి ఓటర్ సర్వేని తహసీల్దార్ పున్నం చందర్ పరిశీలించగా.. ముదిగొండలోని సువర్ణాపురం, న్యూలక్ష్మీ పురం, చిరుమర్రి, వల్లాపురం, పండ్రేగులపల్లి, ఖానాపురం గ్రామాల్లో.. తహసీల్దార్ సునీత ఎల్జిబెత్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ.. ఒకే కుటుంబానికి సంబంధించిన వారు గ్రామంలో వేరువేరు వార్డుల్లో ఉండడంతో వారిని ఒకే వార్డులో చేర్చుతున్నట్లు తెలిపారు. ఓటరు జాబితాను గ్రామపంచాయతీ కార్యా లయం వద్ద ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమం లో ఆర్ఐలు లక్ష్మణ్‌నాయక్, ప్రసన్నకుమార్, సీనియర్ అసిస్టెంట్ ఉపేందర్, బీఎల్వోలు అనితారాజ్యం, శ్రీనివాసరెడ్డి, శైలజ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు సామూహిక అన్నప్రాసన



జమలాపురంలో చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న సిబ్బంది

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం అం గన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్ర మంలో భాగంగా బుధవారం పలువురు చిన్నా రులకు సామూహిక అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహిచారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఏసీడీ పీఓ జి.కృష్ణశ్రీ, సూపర్‌వైజర్ సునీత మాట్లా డుతూ.. గర్భిణులు, తల్లులకు, చిన్నారులకు అందించాల్సిన పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యద ర్శి ప్రసాద్, పల్లె దవాఖానా వైద్యురాలు కుమారి, హెల్త్ అసిస్టెంట్ దండెం సాయిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఉయ్యూరు మల్లిక, అంగన వాడీ టీచర్ లక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ మత రాజకీయాలను ఎండగట్టండి

కొణిజర్ల: బీజేపీ మత రాజకీయాలను ఎండగ ట్టాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయ కుడు షేక్ లాల్‌మియా అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా బుధవారం మండలంలోని ఎల్ఎస్ నగర్‌లో.. ఎత్తెర రమేష్ అధ్యక్షతన నిర్వహిం చిన నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ చిత్ర పటాలకు పూల మాలలేసి నివాళులు అర్పించారు. అనంతరం లాల్‌మియా మాట్లా డుతూ.. దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మల స్ఫూర్తితో పోరాడాలన్నారు. నాయకులు సో ములు, లాల్‌సింగ్, బాబు, కృష్ణ, మోతీలాల్, వెంకన్న, నరసింహారావు లాలీ పాల్గొన్నారు.

కార్పొరేట్ల కోసమే కేంద్ర ప్రభుత్వం..

బోనకల్: కార్పొరేట్ల కోసమే బీజేపీ పనిచేస్తోం దని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వ రావు అన్నారు. బుధవారం మండలంలోని ముష్టికుంట్లలో నిర్వహించిన సీపీఎం మహాస భలో ఆయన మాట్లాడారు. సీతారాం ఏచూరి అకాలమరణం దేశ రాజకీయాలకు తీవ్రనష్టమ న్నారు. దేశంలో నిత్యావసరాల ధరలు విప రీతంగా పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం శాఖా కార్యదర్శిగా పిల్లలమర్రి నాగేశ్వరరావు, దూబ భద్రాచలం, బొడ్డుపల్లి కోటేశ్వరరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ మహాసభలో సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, చింతలచెర్వు కోటేశ్వరరావు, కొంగర వెంకటనారాయణ, కొరివి తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు అంకితభావంతో పనిచేయాలి

పెనుబల్లి: చికిత్స కోసం వచ్చే వారి విషయంలో వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయా లని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి సూచిం చారు. బుధవారం పెనుబల్లి ప్రభుత్వాస్పత్రిని ఆమె తనిఖీ చేశారు. ఈసందర్భంగా క్యాజువాలిటీ, ఓపీ విభాగాలను పరిశీలించాక కుక్క, పాము కాటు మందుల లభ్యతపై సూపరింటెండెంట్ కిరణ్‌తో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్య రక్షణ కోసం కృషి చేస్తోందని, తాను సైతం నియోజకవ ర్గంలో సమస్యల పరిష్కారానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కాగా, మెనూ ప్రకారం భోజనం



వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి, దయానంద్

ఇవ్వడం లేదని చికిత్స పొందుతున్న కొందరు ఫిర్యాదు చేయగా ఫుడ్ కాంట్రాక్టర్‌పై ఎమ్మెల్యే ఆగ్ర హం వ్యక్తం చేశారు. అనంతరం వివిధ సంఘాల నాయకులు ఆస్పత్రి సౌకర్యాల కల్పనపై ఎమ్మెల్యే రాగమయికి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్, సోమరాజు సీతారామారావు, శ్రీనివాసరెడ్డి, కోటేశ్వ రరావు, దామోదర్, ప్రకాశ్, మాధవరావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం ప్రారంభం..

వేంసూరు: మండల పరిధిలోని అడసర్లపాడు, రాయుడిపాలెంలో నిర్వహించిన గననాథుడి నిమ జ్జన వేడుకల్లో.. ఎమ్మెల్యే రాగమయి పాల్గొని అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

కల్లూరురూరల్: మండలంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహిం చారు. ఎంపీడీఓ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండలంలోని ప్రభుత్వం నిర్దేశిం చిన కార్యక్రమాలు ఏ మేరకు లక్ష్యాలు సాధించారో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. కార్యక్రమం లో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ఎం పీఓ సురేష్‌బాబు, ఐకేపీ ఏపీఎం వెంకట రామా రావు, ఏఓ ఎం.రూప, ప్రభుత్వ డాక్టర్ తపస్సుం, ఈజీఎస్ ఏపీఓ హేమమాలిని పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారి సమీక్ష



మాట్లాడుతున్న టి.సునీల్‌రెడ్డి

సత్తుపల్లిరూరల్: ప్రభుత్వ శాఖల వారీగా ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులపై మండల ప్రత్యేక అధికారి టి.సునీల్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహిం చారు. ఆయా శాఖల అధికారులు మండల ప్రగతి నివేదికలను వివరించారు. అన్నిశాఖలు సమన్వ యంతో పనిచేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగ వంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఎన్‌సీహెచ్ నాగేశ్వరరావు, ఐబీ డీఈఈ వెంకటేశ్వర్లు, పీహెచ్‌సీ వైద్యుడు అవినాష్, ఎంపీఓ కృష్ణయ్య, ఈజీఎస్ ఏపీఓ బాబురావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి..



మాట్లాడుతున్న మండలప్రత్యేకాధికారి విజయలక్ష్మి

ముదిగొండ: గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల విషయం లో అలసత్వం వహించొద్దని మండల ప్రత్యేకాధి కారిణి విజయలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ శాఖల మండల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంపీఓ వాల్మీకి కిషోర్, సూపరిండెంట్ బాస్కర్‌రావు, వివిధ శాఖల మండల అధికారులుపాల్గొన్నారు.

గెజిటెడ్ హెచ్‌ఎంల కమిటీలు ఎన్నిక

వైరా/కొణిజర్ల: గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సం ఘం వైరా, కొణిజర్ల మండలాల కమిటీలను బుధ వారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు రాయల వీరస్వామి, ప్రధాన కార్యదర్శి బుగ్గినేని నాగేశ్వరరావు, పరిశీలకులు కె.మార్క్, ప్రభాకర్ సమక్షాన ఎన్నికలు జరిగాయి. ఈ సంద ర్భంగా వైరా మండల అధ్యక్షుడిగా వైరా జీపీఎస్ హెచ్ఎం జి.మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా గొల్లపూడి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం విజయబాబు ఎన్నికయ్యారు. అలాగే, కొణిజర్ల మండల అధ్యక్షు డిగా పమ్మి శివనారాయణ(హెచ్ఎం, గుబ్బగుర్తి), ప్రధాన కార్యదర్శిగా కె.లక్ష్మీనారాయణ(హెచ్ఎం, సింగరాయపాలెం)ను ఎన్నుకున్నారు. ఈసంద ర్భంగా జిల్లా అధ్యక్షుడు వీరస్వామి మాట్లాడుతూ 2022 వేసవిలో పనిచేసిన కాలానికి ఈఎల్‌లు జత చేయాలని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమ



వైరా: మాట్లాడుతున్న జీహెచ్‌ఎంల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వీరస్వామి

స్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎం ఈఓలు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఎం.శ్యాంసన్, హెచ్ ఎంలు డి.సత్యనారాయణ, మల్లీశ్వరి, సూర్యకు మారి, చావా శ్రీనివాసరావు, డి.అబ్రహం తదితరు లు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కొణిజర్ల: తమ తండ్రుల కాలం నుంచి ఉన్న రహ దారిని తమదంటూ.. కోర్టు ఉత్తర్వులను సైతం ధిక్క రించి రహదారిని ఆక్రమించుకుని ఫెన్సింగ్ వేశారని మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన జట్ల ఆనందరావు బుధవారం తహసీల్దార్ తఫ్జల్ హుస్సేన్‌కు ఫిర్యాదు చేశారు. లక్ష్మీపురంలో తమ పొలం పక్కనే ఖమ్మం నగరానికి చెందిన ఓ కార్పొ రేట్ వైద్యశాల అధినేత కొనుగోలు చేసి తాము 25ఏండ్ల క్రితం పొలాలకు వెళ్లేందుకు ఏర్పాటు చేసు కున్న రహదారిని ఆక్రమించుకుని ఫెన్సింగ్ వేస్తే దానిని తాము తొలగించామన్నారు. ఇట్టి విషయమై కోర్టు యథాతద స్థితి కొనసాగించమని తీర్పు ఇచ్చినా తమకు ఇంజక్షన్ ఆర్డర్ ఉందని చెప్పి దౌర్జ న్యంగా మరలా తమ భూమిలోకి వచ్చి ఫెన్సింగ్ వే శారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై తక్షణమే వి చారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు.

బాధితులకు సాయం అందించాలని వినతి..



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎర్రుపాలెం: మండలంలోని చొప్పకట్లపాలెం, కొత్త పాలెం గ్రామాల్లోని వరద బాధితులకు సాయం అందజేయాలని కోరుతూ.. బుధవారం మండల తహసీల్దార్ ఎం.ఉషాశారదకు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కూరపాటి ప్రభాకర్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి రత్నాకర్‌మాదిగ వినతిప త్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సగ్గుర్తి శ్యాంప్రసాద్, పల్లెకంటి సుధీర్, బొక్కా రమే ష్, సామేలు, బాబురావు తదితరులున్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

చింతకాని: మండలంలోని పాతర్లపాడుకి చెందిన దండా ఉపేందర్, సాయి, పుల్లయ్య ముగ్గురు వ్యక్తు లపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 16న వినాయక నిమజ్జన సమయంలో పాతర్లపాడుకి చెందిన ఆ ముగ్గురు కంచుమర్తి సీతారావమ్మ ఇంటికి వచ్చి అసభ్య పదజాలంతో దూషిస్తూ.. బెదిరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సై నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'అక్రమంగా పట్టా చేశారు..'

కారేపల్లి: వివాదంలో ఉన్న భూమిపై కోర్టు స్టే ఆర్డర్ జారీ చేసినా రెవెన్యూ అధికారులు అక్రమంగా పట్టాదారు పాసు పుస్తకం జారీ చేశారని పలువురు ఆరోపించారు. ఈమేరకు కారేపల్లిలో బుధవారం భాగ్యనగర్‌తండాకు చెందిన ఆలోతు అశోక్, ఆలోతు కిషోర్ మాట్లాడారు. తమ తాత పేరిట ఉన్న భూమిని ముగ్గురు కుమారులకు దక్కలా ఒప్పందం చేయగా, ఆతర్వాత వివాదం రావడం తో కోర్టు స్టే జారీ చేసిందన్నారు. కానీ ఇప్పుడు అధికారులు ఒకరికే పట్టా చేశారని, ఇదేమిటని అడి గితే అధికారులు బెదిరిస్తున్నారని వాపోయారు.

విద్యుత్ స్తంభాల పరిశీలన

కారేపల్లి: ఇటీవల కారేపల్లిలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ పర్యటించగా గ్రామస్తులు విద్యుత్ సమస్యలను ఆయన దృష్టికి తీసు కొచ్చారు. ఎమ్మెల్యే ట్రాన్స్‌కో అధికారులను ఆదేశిం చారు. దీనిలో భాగంగానే.. ట్రాన్స్‌కో ఏఈ విజయ్‌కుమార్, స్థానిక కాంగ్రెస్ నాయకులు మేదరి టోనీవీరప్రతాప్, ఎండీ హనీఫ్, షఫీ, మజీద్‌పాషా, ఇమ్మడి ఇరుపతిరావు, చెవుల చం దూ, తొగర శ్రీను.. ఆయా వీధుల్లో పర్యటించి సుమారు 60 విద్యుత్ మిడిల్ పోల్స్ అవసరమని నివేదికలను తయారు చేశారు.

కార్మిక పక్షపాతి నాగభూషణం



మాట్లాడుతున్న బాగం హేమంతరావు

కొణిజర్ల: కార్మికుల సమస్యల కోసం తన చివరి శ్వాస వరకు పోరాడిన కార్మిక పక్షపాతి కొల్లి నాగ భూషణం అని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యద ర్శి సింగునరసింహారావు తెలిపారు. బుధవారం మండలంలోని పెద్దగోపతిలో నిర్వహించిన ఏఐటీ యూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లి నాగభూషణం సం స్మరణ సభలో వారు పాల్గొని మాట్లాడారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులు అర్పిం చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, నాయకులు బాబు, రమేష్, రామాంజనే యులు, శివరామకృష్ణ, రామకృష్ణ, అశోక్, నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

వైరా/వేంసూరు: ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ చింతల వేణు సూచించారు. వైరా మున్సిపల్ కార్యాలయంలో బుధవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మెప్మా, మున్సిపల్ సిబ్బందితో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించిన అనంతరం మాట్లాడారు. అదే విధంగా వేంసూరు మండల పరిషత్ కార్యాలయంలో ఐకేపీ, ఈజీఎస్, పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల హెచ్‌ఎంలతో ఎంపీడీఓ రమాదేవి సమావేశమై మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న పను లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. కార్యక్ర మంలో మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మల ఏర్పాటు నిమిత్తం గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుం దని విద్యుత్‌శాఖ ఏఈ శరత్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని లలిత కుమారిరోడ్‌లో ఉదయం 9 గంటల నుంచి సా యంత్రం 4 గంటల వరకు కరెంట్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కల్లూరురూరల్: మండలంలోని చెన్నూరు ఫీడర్ లో మరమ్మతుల దృష్ట్యా చెన్నూరు, రావికం పాడు, లింగాల, ఎర్రబోయినపల్లి, పెద్దకోరు కొండి గ్రామాల్లో గురువారం ఉదయం 8 గం టల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వ్యవ సాయానికి విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ తిరుప తయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సాగర్ జలాలు అందించాలి



గోపాలపేటలో మాట్లాడుతున్న రమేష్

తల్లాడ: మండలంలోని గోపాలపేటలో దొడ్డా పిన్ని పాపయ్య నివాసంలో బుధవారం సీపీ ఎం పార్టీ మహాసభ నిర్వహించారు. ఈ సభలో పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకుడు భద్రయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ.. ఇటీవల వచ్చిన వరదలతో బలహీనంగా ఉన్న కాల్వగట్లు తెగిపోగా.. వాటి మరమ్మతుల విషయంలో ప్రభుత్వం అలసత్వం చూపిస్తుందన్నారు. దీంతో పం టలకు సాగునీరు అందక ఎండిపోతున్నా యని, ఇప్పటికై ప్రభుత్వం స్పందించి త్వరగా గండ్లు పూడ్చి సాగునీరు అందించాలన్నారు. ఈ మహాసభలో నూతన శాఖ కార్యదర్శిగా పెరసాని వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సభలో జిల్లా నాయకుల తాతా భాస్కర్‌రావు, మండల కార్యదర్శి రామలింగే శ్వరరావు, సత్యనారాయణరెడ్డి, మోహన్‌రావు, మస్తాన్, కృష్ణయ్య, కృష్ణయ్య, వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



సంతకాలు సేకరిస్తున్న దృశ్యం

వైరా: వెల్ఫేర్ బోర్డులో అవినీతికి తావు లేకుం డా స్కీములు విడుదల చేయడంతో పాటు వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని కార్మిక సం ఘాల ప్రతినిధులతో నియమించాలని ఐఎఫ్‌టీ యూ వైరా కార్యదర్శి యలదండి బాబు కోరారు. ఈ మేరకు బుధవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో భవన కార్మికులతో సంతకాల సేకరణ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రూ. కోటికిపైగా వ్యయంతో నిర్మించే నిర్మాణాలపై 2శాతం సెస్సు వసూలు చేయాలన్నారు. కార్మికులకు ప్రమాద మర ణానికి రూ. 10 లక్షలు, సహజ మరణానికి రూ.5 లక్షలు, దహన, ప్రసూతి, వివాహ కను కల కింద రూ.లక్ష వరకు పెంచాలన్నారు. కార్యక్రమంలో గొలుసు నాగేశ్వరరావు, బద్రి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల సందర్శన..



పాఠశాలను సందర్శిస్తున్న మండల ప్రత్యేకాధికారి సాయినాథ్

ఏన్కూరు: స్థానిక గురుకుల విద్యాలయాన్ని మండల ప్రత్యేకాధికారి ఆర్.సాయినాథ్ బుధ వారం సందర్శించారు. ఈ సందర్భంగా వం టగది, భోజనశాల, తరగతి గదులను, డార్మెం టరీ, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేసి.. విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి పాఠశాల సమ స్యలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీ డీఓ ఎస్.రమేష్, డిప్యూటీ వార్డెన్ విశ్వేశ్వర రావు, ఏటీపీ సునీల్ పాల్గొన్నారు.

గురుకులాల సమస్యలు పరిష్కరించాలి

ఏన్కూరు/కొణిజర్ల/బోనకల్: గురుకుల విద్యాల యాల, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిం చాలని రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా జేఏసీ, టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురుకుల ఉపాధ్యాయు లు నల్లబ్యాడ్జీలతో నిరసనలు చేశారు. బుధవారం ఏన్కూరులోని గురుకుల పాఠశాల, కొణిజర్లలోని అమ్మపాలెం పంచాయతీ పరిధిలోని జ్యోతీబా పూలే బీసీ బాలురు గురుకుల పాఠశాల, మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో, బోనకల్‌లోని సోష ల్‌వెల్ఫేర్, గురుకుల ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిర సన తెలిపారు. ఈ సందర్భంగా కొణిజర్ల టీఎస్ యూటీఎఫ్ మండల కార్యదర్శి ప్రసాదరావు మాట్లాడుతూ.. అద్దెభవనాలు, అరకొర సౌకర్యా లను పరిష్కరించాలని, పాఠశాల పనివేళలను సవ రించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అం దించేందుకు అవకాశాలు కల్పించాలని కోరారు. అదే విధంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 22, 23 తేదీల్లో కలెక్టర్‌లకు మెమోరాండం, శాసన సభ్యు లకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల 28న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహి



కొణిజర్ల: మైనార్టీ గురుకులం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు జితే ష్ పాటిల్, క్రాంతికుమార్, లక్ష్మీనారాయణ, జేఏసీ నాయకులు సుదర్శన్‌రావు, వేము రాజు, సునీల్, శ్రీనివాస్, విశ్వేశ్వరరావు, లక్ష్మి, విజయ్‌కుమారి, రజిని, జమునరాణి, చైతన్య, అనీల్, ధర్మ, యూటీ ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామ కృష్ణ, యూటీఎఫ్ నాయకులు కోటేశ్వరరావు, మైనార్టీ గురుకుల ప్రతినిధులు కొండలరావు, శ్రీనివాస్, నాగేశ్వరరావు, యాదగిరి, లక్ష్మణ్, బీసీ గురుకుల ప్రిన్సిపల్ జుబేదా, పద్మజ,. నాగరాజు, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పద్మావతి, షీలాబేగం, ఎస్‌కే ఫర్జానా, నాగమణి, స్వరూప, రాణి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణేష్ శోభాయాత్ర

వైరా: వైరాలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ శోభాయాత్ర వైభవంగా సాగింది. నిమజ్జన వేడుకల్లో భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం 27 కేజీల వినాయకుడి లడ్డూను వేలం వేయగా అమ్మ వాటర్ ప్లాంట్ నిర్వాహకుడు కొణతలపల్లి నగేష్ రూ.51,116 వేలకు దక్కించుకోగా.. 5 కేజీల లడ్డూను రాయల నాగేశ్వరరావు రూ.12,116 వేలకు దక్కించుకున్నారు. మిట్టపల్లి నాగేశ్వరరావు హుండీ పాటను రూ.28,116 వేలకు దక్కించుకున్నాడు. అనంతరం స్వామిని ఊరేగించి సోమవరం నల కుంట చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమం



వేలంలో లడ్డూ దక్కించుకున్న నగేష్‌తో ఆర్యవైశ్య సంఘం బాధ్యులు

లో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కిరణ్‌కు మార్, విశ్వేశ్వరరావు, వాసు, కృష్ణమూర్తి, శబరినాథ్, సత్యంబాబు పాల్గొన్నారు.

పాస్టర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి



దీపక్ జాన్‌కు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

కల్లూరు/కల్లూరురూరల్: రాష్ట్రంలోని క్రిస్టియన్ పాస్టర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం మంజూరు చేయాలని, పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్‌కు ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నో కుమార్ ఆధ్వర్యం లో ప్రతినిధి బృంద సభ్యులు బుధవారం వినతిప త్రం అందజేశారు. నూతనంగా నిర్మించే మం దిరాలకు ఆర్థిక సాయం అందించాలని, క్రైస్తవులకు శ్మశాన వాటికలు మంజూరు చేయాలని, క్రైస్తవ సమాజానికి హైదరాబాద్‌లో క్రిస్టియన్ భవన్ నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా క్రిస్టియన్లకు బీసీసీ సర్టిఫికెట్లు మంజూరు చేయా లని, ఉపాధి రుణాలు మంజూరు చేయాలని కోరారు.

వరద బాధితుల కోసం 'మేము సైతం'

తల్లాడ: వరద బాధితుల సహాయార్థం తల్లాడ మం డల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుగ్గల రఘుప తిరెడ్డి, వైరా మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ వేమిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం, తల్లాడ మండల గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ బాజోజ్ శేషభూషణం ఆధ్వర్యంలో రూ.10వేలు అందించారు. బుధవారం వీటిని ఎమ్మెల్యే రాగమయి క్యాంప్ కార్యాలయంలో అం దించారు. కార్యక్రమంలో శేషభూణం, వేమిశెట్టి శం కర్, వెంకటకృష్ణ, వీరారెడ్డి, రఘుపతిరెడ్డి, జమార్, సుధాకర్ పాల్గొన్నారు.

తల్లాడ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థులు..

పదో తరగతి 1990–91 జెడ్పీహెచ్ఎస్ తల్లాడ పూర్వ విద్యార్థులు.. ఖమ్మంలోని వెంకటేశ్వనగర్ కాలనీలోని బాధితులకు 50వేల విలువైన నిత్యావ సర సరుకులు అందించారు. అదే విధంగా తమ తోటి మిత్రుడి కుమార్తె వివాహానికి సాయమందిం చారు. డాక్టర్ కె.వి.కృష్ణారావు, అప్పాలరాజు, రహీం , కృష్ణయ్య, ప్రతాప్, కృష్ణకుమారిలు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

వేంసూరు: మండల పరిధిలోని అడర్లపాడులో కాం గ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. 13.50 క్వింటాళ్ల బియ్యం, 150 కేజీల నూనె ప్యాకెట్లు, 40 కేజీల కందిపప్పు, వంట సామగ్రి సేకరించి.. బాధితులకై బుధవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆధ్వర్యంలో ఖమ్మం తరలించే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో సోమిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సత్యనారాయ ణరెడ్డి, సాంబశివరెడ్డి, బుచ్చాలు, రాఘవరెడ్డి, శ్రీనివసరెడ్డి, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు నాయకులు పాల్గొన్నారు.

ఏన్కూరు: మున్నేరు పరివాహక ప్రాంతంలోని 50 మంది వరద బాధితులకు స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సమీపంలో బైబిల్ మిషన్ సంఘ కాపరి కమల అద్భుత కుమార్ ఆధ్వర్యంలో బుధవారం వారానికి సరిపడా బియ్యం, కిరణా సరుకులు, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవకు రాలు స్వప్న, అనురాగ్, అజయ్‌కిరణ్, ప్రసాదు, బ్రదర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

వరద బాధితులకు రూ.55వేలు వితరణ

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని డాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పిలుపు మేరకు ఖమ్మం వరద బాధితులకు రూ.55 వేలు నగదును బుధవారం అందించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే రాగమయి, దయానంద్‌లు.. సత్తు పల్లి డాక్టర్స్ అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్లు శివకృష్ణ, ఎస్‌కె మౌలాలి, రమే ష్‌చంద్ర, కిరణ్, గోకినేని వినీష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి వితరణ

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం గ్రామా నికి చెందిన ఎస్ఆర్ఐ లక్కిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి రూ.15వేల విలువైన క్రీడా సామగ్రి, క్రీడా దుస్తులు వితరణ చేశారు. బుధవారం పాఠశాలలో నిర్వహిం చిన సమావేశంలో సామగ్రిని మాజీ సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ చేతుల మీదుగా క్రీడాకారులకు అందచేశారు. అదే విధంగా నిడమానూరు సత్య నారయణ అందించిన రూ.10వేల ఆర్థిక సాయా న్ని.. పాఠశాల వాలంటీర్ వెంకటేశ్వర్లుకు హెచ్ఎం మురళీమోహన్‌రావు అందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట సత్యనారాయ ణరెడ్డి, సొసైటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ షేక్ జానీ పాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

మధిరరూరల్: మండల స్థాయి పాఠశాలల క్రీడ లను పురస్కరించుకొని మర్లపాడు హైస్కూల్ విద్యార్థులకు బుధవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. సూరంశెట్టి ఉషారాణి జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు పాఠశాల విద్యార్థులకు రూ.12వేలు విలువచేసే 20 జతల క్రీడా దుస్తులను బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద కిషోర్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి, విద్యా ర్థుల ప్రతిభను ప్రోత్సహించడానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పెన్మత్స భీమరాజు, ఉపాధ్యా యులు సాబిరా బేగం, చంద్రశేఖరరావు, రమా దేవి, వీరయ్య, వెంకటేశ్వరరావు, యరమల కోటారెడ్డి, నాగూర్ సాహెబ్, శిరీష పాల్గొన్నారు.

స్పోర్ట్స్ యూనిఫాం..

కొణిజర్ల: మండలంలోని తనికెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి తుప్పతి మల్లిఖార్జున్ (షటిల్ బ్యాడ్మింటన్ జాతీయ రిఫరీ) తన తమ్ముడు వెంకటరెడ్డి జ్ఞాపకార్థం పాఠశాల బాలికలకు స్పోర్ట్స్ యూనిఫాం బుధవారం వితర ణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డి.అబ్రహం, పీడీ దొండపాటి శ్రీనివాస్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

టీషర్టులు అందజేత..

ఏన్కూరు: మండలంలోని తిమ్మారావుపేటలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన మహమ్మద్ షకీల్ తన తండ్రి జ్ఞాపకార్థంగా రూ.10 వేల విలువగల టీషర్టులను బుధవారం అందించారు.

టై, బెల్టులు పంపిణీ..

చింతకాని: మండలంలోని చిన్నమండవలో ప్రాథ మిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు భాగం ఫౌండే షన్ వ్యవస్థాపకుడు రాకేష్.. టై, బెల్టులను బుధ వారం పంపిణీ చేశారు. కష్టపడి చదివే వారికి అండ గా ఉంటామన్నారు. పది పరీక్షల్లో 9.5 గ్రేడ్లు సాధిం చిన విద్యార్థికి రూ.10 వేల ప్రోత్సాహం అందిం చారు. అలాగే ప్రత్యేక తరగతుల్లో అందించే అల్పా హారానికి ఆర్థిక సాయం అందజేస్తామన్నారు.

బీటెక్ విద్యార్థికి చేయూత



చెక్కు అందిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

ఖమ్మం సహకారనగర్: వైరాకు చెందిన బాబర్ ఇం జనీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతుండగా పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.15వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ మేరకు చెక్కును కలెక్టరేట్‌లో బుధవారం అదనపు అదనపు కలెక్టర్ పి.శ్రీజ చేతుల మీదుగా అందిం చారు. ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య, విద్యార్థి తల్లి అంజుమ్ పాల్గొన్నారు.